రోజుకు 2.10లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలి

గోదావరిఖని, అక్టోబర్ 5: వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం కోసం ఇక నుంచి రోజుకు కనీసం 2.10లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా జరుపాలని సింగరేణి సీఎండీ బలరామ్ ఆదేశించారు. శనివారం సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు ఉత్పత్తి, రవాణాపై సమీక్షించారు. ఓసీపీలో ఉన్న నీటిని పూర్తిగా తొలగించాలని, రోజుకు 15లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు. ఇప్పటికి అర్ధ సంవత్సరం పూర్తయిన సందర్భంగా మిగిలిన తెరిపి కాలంలో ఇచ్చిన లక్ష్యాలను దాటి ఉత్పత్తులు సాధించాలన్నారు.

ప్రభుత్వ ఐటీఐలో కొత్త కోర్సులు

- వాకెన్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం
- ప్రిన్సిపాల్, కన్వీనర్ వెంకట్‌రెడ్డి

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 5: పెద్దపల్లి, రామగుండం ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఆరు నూతన కోర్సులను ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, కన్వీనర్ బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. మ్యాన్‌ప్యాచురింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్-డిజిటల్ మ్యాన్‌ప్యాచురింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్, బేసిక్ డిజైనర్, వైర్ టూల్ వెరిఫైర్ (మెకానికల్), అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మెసినింగ్ టెక్నిషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులు ఉన్నట్లు చెప్పారు. వాకెన్ ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు వెబ్‌సైట్‌లో (iti.telangana.gov.in) దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఆప్షన్లు ఎంచుకుని నేరుగా ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో దరఖాస్తు పామ్, ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని సూచించారు. ఒక్కో కోర్సుల్లో 40సీట్ల చొప్పున రెండు కళాశాల్లో 480 సీట్లలో అభ్యర్థులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE AT : MANTHANI.
O.S. No. 17 of 2024
Between:
Peraboina Ravinder & Others ...plaintiff.
AND
The Manager/SOM SCCL, OCP-II & Others ...Defendant
To,
All Concerned. Defendant No.4
NOTICE
Whereas the above named Plaintiff have filed A suit for declaration, declaring the plaintiffs are the class-1 legal heirs of deceased Late Peraboina Bala Komuraiah and Late Peraboina Komuramma against the defendant.That the said case is posted on **28.11.2024** for your appearance at 10.30 A.M before the said court.
Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided ex-parte against you.
"By order of the court"
Sd/- KVLN HARI BABU & B. ANJANEYULU
Advocates Manthani, Cell: 9014222255

ఎల్‌హెచ్‌డీ యంత్రాలు ప్రారంభం

గోదావరిఖని, అక్టోబర్ 5: జీడీకె 11 ఇంక్లైన్ గనికి వచ్చిన మూడు నూతన ఎల్‌హెచ్‌డీ యంత్రాలను శనివారం సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, పాత యంత్రాలతో తరుచూ బ్రేక్ డౌన్‌లతో వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం అసాధ్యంగా మారిందన్నారు. సీఎండీ చొరవతో కొత్త యంత్రాలను తరలించుకున్నట్లు తెలిపారు. అనంతరం జీఎం గని ఉపరితలంలోని ఉద్యోగుల విశ్రాంతి గదులను పరిశీలించారు. ఇక్కడ ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య, స్వామి, ఆరెల్లి పోశం, గని ఏజెంట్ సీ శ్రీనివాస్, మేనేజర్ బీ మల్లేశం, గ్రూప్ ఇంజినీర్ బీ రాందాస్, పిట్ సెక్రటరీ ఎం సంపత్, డిప్యూటీ ఎస్ఎస్‌వో వై హనుమండ్లు, పిట్ ఇంజినీర్ రాకేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331783-All

DASARA OFFER
★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516. NT-333073

JYOTHI COLLEGE OF EDUCATION
(V) Thadoor, (M) Thangallapalli, (D) Rajannasircilla
Category-B
(Managment Seats available)
Cell: 9491472549, 9966494046, 9490865347

WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720. NT-336725-All

LOST
తేది: 01-10-2024, మంగళవారం రోజున సుల్తానాబాద్ నుండి పెద్దపల్లికి వెళ్తుండగా మార్గమధ్యంలో నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం: 1099/2011 పోయినది. దొరికిన వారు సంప్రదించండి:
పేరం సుజాత W/o. బాబురావు.
సెల్: 94934 67653.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సుల్తానాబాద్: కాకా విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ధర్మారం: మండల కేంద్రంలో రక్తదానం చేస్తున్న విప్ లక్ష్మణ్ కుమార్

ఘనంగా కాకా జయంతి

- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఆశయసాధనకు పాటుపడాలని పిలుపు

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలను శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కాకా విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతిఒక్కరూ కాకా ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా గొప్ప కార్యక్రమాలు చేపట్టిన ఘనత కాకాకే దక్కుతుందన్నారు.

- మంథని/గోదావరిఖని/కాల్వశ్రీరాంపూర్/ఫర్టిలైజర్‌సిటీ/పెద్దపల్లి టౌన్/కమాన్‌పూర్/ఎలిగేడు/పెద్దపల్లి రూరల్/ఓదెల/జూలపల్లి/రామగిరి/యైటింక్లయిన్‌కాలనీ/ముత్తారం

ఫర్టిలైజర్‌సిటీ: గోదావరిఖని పట్టణంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 5: గోదావరిఖనిలో స్థానిక జీఎం కాలనీ ములమలుపు వద్ద ఉన్న వెంకటస్వామి విగ్రహానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేశ్, సీనియర్ నాయకులు మల్లికార్జున్, కార్పొరేటర్ మహంకాళిస్వామి, నాయకులు ఉన్నారు.

'కాకా' ఆశయ సాధనకు కృషి: ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

కోల్‌సిటీ, అక్టోబర్ 5: కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి (కాకా) ఆశయ సాధనకు కృషి చేస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ పేర్కొన్నారు. కాకా జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, మేయర్ అనిల్‌కుమార్ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాకా ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఇక్కడ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కాకా జయంతి వేడుకలు నిర్వహించారు.

పదవులకే వన్నెతెచ్చిండు: ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, అక్టోబర్ 5: కార్మిక నేత గడ్డం వెంకటస్వామి పదవులకే వన్నె తెచ్చాడని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. శనివారం సుల్తానాబాద్‌లోని చౌరస్తాలో కాకా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటస్వామి కార్మికులకు అండగా నిలిచిన గొప్ప నాయకుడు అని కీర్తించారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, బిరుదు సమతకృష్ణ, మినుపాల ప్రకాశ్‌రావు, శ్రీగిరి శ్రీనివాస్, అంతటి అన్నయ్యగౌడ్, సాయిరి మహేందర్, చిలుక సతీశ్, వేగోళం అబ్బయ్యగౌడ్, కిషోర్, జానీ, అమిరిశెట్టి తిరుపతి ఉన్నారు.

రక్తదానం చేసిన విప్ అడ్లూరి

ధర్మారం, అక్టోబర్ 5: కాకా జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని సంజీవని దవాఖానలో మదర్ థెరిస్సా బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రారంభించి, రక్తదానం చేశారు. తర్వాత జీపీ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి.. పార్టీ శ్రేణులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్లానాయక్, వైస్ చైర్మన్ అరిగెల లింగయ్య, డైరెక్టర్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నాయకులు ఉన్నారు.

పెద్దపల్లి: నివాళులర్పిస్తున్న కలెక్టరేట్, అదనపు కలెక్టర్

మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

పెద్దపల్లి, అక్టోబర్ 5: మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గడ్డం వెంకట స్వామి చిత్రపటానికి అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ జిల్లా అధికారులు పీ ప్రవీణ్ కుమార్, దాసరి కల్పన, మాధవి, ప్రమోద్‌కుమార్, సురేశ్, రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, పర్యవేక్షకుడు బండి ప్రకాశ్ ఉన్నారు.

ముగిసిన డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 5: డీఎస్సీ-2024 ఫలితాల్లో అర్హత పొందిన అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినట్లు డీఈవో మాధవి తెలిపారు. పెద్దపల్లి ఎంఆర్‌సీ కార్యాలయంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న సర్టిఫికెట్ల పరిశీలన శనివారం రాత్రి ముగిసిందని చెప్పారు.. జిల్లాలో 93 పోస్టులకు 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసి రాష్ట్ర విద్యాశాఖకు పంపినట్లు తెలిపారు. స్పెషల్ ఎడ్యుకేషన్‌లో ఐదు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు సంబంధించిన అభ్యర్థుల జాబితా విడుదల కాలేదన్నారు. కాగా 88 పోస్టులకు 202 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలన చేసినట్లు పేర్కొన్నారు.

బాపు మృతి తీరని లోటు

బాపు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పుట్ట మధూకర్

మంథని రూరల్, అక్టోబర్ 5: కన్నాల ఎంపీటీసీ పోయిల శారద భర్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాపు మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే, జడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధూకర్ పేర్కొన్నారు. శనివారం ఆయన బాపు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎగోలపు శంకర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

మాదిగలను మోసం చేస్తే సహించం

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 5: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ ప్రకారం మాదిగలకు ఉద్యోగ నియామకాలు కేటాయించాలని, మోసం చేయాలని చూస్తే సంహించేదిలేదని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంథని చందు స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. మాదిగలపై సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని ఖండిస్తూ ఈ నెల 9న జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద చేపట్టే నిరసనకు నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఇక్కడ అంబాల నరేశ్, పల్లె బాబు, మడిపల్లి దశరథం, బొట్కు రమేశ్, సిరిసిల్ల శంకర్, దాసరి కిషన్, తదితరులు ఉన్నారు.

కళాశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

సుల్తానాబాద్, అక్టోబర్ 5: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ పేర్కొన్నారు. శనివారం సుల్తానాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చుతున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. తైక్వాండో పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన పెద్ది పార్థును అభినందించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ రాంచంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నేతలపై దాడి సరికాదు

ఓదెల, అక్టోబర్ 5: గుండ్లపల్లిలో కాంగ్రెస్ గుండాలు బీఆర్ఎస్ నేతలపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్న బీఆర్ఎస్ నాయకులు దాసరి ఉష, మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు అధికారం ఉందని విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై దాడి చేసిన వారి వెంటనే అరెస్ట్ చేయాలని, లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మ్యాడగోని శ్రీకాంత్, పులుగు తిరుపతిరెడ్డి, ఆళ్ల రాజిరెడ్డి, ఆరెల్లి మొండయ్య, పాల రామారావు, శంకర్‌రెడ్డి, కొట్టె మహేందర్, నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, సమ్మిరెడ్డి, కృష్ణారెడ్డి ఉన్నారు.

బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఉద్యోగుల ధర్నా

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 5: రామగుండంలో బీ థర్మల్ విద్యుత్ కేంద్రం స్థానంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న 800మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌లో సింగరేణి భాగస్వామ్యాన్ని వ్యతిరేకిస్తూ రెండోరోజు శనివారం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఉద్యోగులు మెయిన్‌గేట్ వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఇక్కడ డీఈలు డీ శంకరయ్య, కే శ్రీనివాసరావు, బాలకృష్ణ, సూర్యనారాయణరెడ్డి, కృష్ణామూర్తి, ఈఈ సత్యశ్రీనివాస్, ఏఈలు సీహెచ్ అనిల్‌కుమార్, రాజశేఖర్, కిశోర్, శివకుమార్, అకౌంట్స్ అధికారులు, కార్మికులు నరసింహులు, కృష్ణమూర్తి, ఫోర్‌మెన్‌లు, ఆయా సంఘాల నాయకులు ఉన్నారు.

సింగరేణి బకాయిలు చెల్లించాలి

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి వెంటనే రూ.33వేల కోట్ల బకాయిలు చెల్లించాలని సీఐటీయూ ప్రధాన కారదర్శి మంద నర్సింహరావు డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సంస్థ ఆర్జించిన లాభాల నుంచి కార్మికులకు వాటా చెల్లించడంలో ఆలస్యం చేయడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. లాభాల వాటా ఇవ్వడానికి సైతం డబ్బులు లేక యాజమాన్యం బ్యాంకుల చుట్టు ప్రదక్షిణలు చేస్తోందని విమర్శించారు. ఇక్కడ ప్రవీణ్ కుమార్, ఎస్ వెంకన్న, రాంప్రసాద్, నర్సింహ, శ్రావణ్, వినేశ్, వినయ్ ఉన్నారు.

రీజినల్ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం

రామగిరి, అక్టోబర్ 5: సింగరేణి ఆర్జీ-3 ఏరియాలో డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడియంలో రీజనల్ స్థాయి బాస్కెట్‌బాల్, లాన్ టెన్నిస్ పోటీలను ఆర్జీ-3 మెడికల్ సూపరింటెండెంట్ డా కళ్యాణ్ చక్రవర్తి ప్రారంభించారు. కంపెనీ స్థాయి, కోల్ ఇండియా పోటీల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు రాంచంద్రారెడ్డి, కోట రవీందర్, అధికారులు సుదర్శనం, పర్శ శ్రీనివాస్, కోఆర్డినేటర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

అదుపు తప్పి.. పల్టీలు కొట్టి..

- పెద్దకల్వల వద్ద డివైడర్‌ను ఢీకొట్టిన కారు

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 5: పెద్దకల్వల వద్ద శనివారం ఓ కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టింది. స్థానికుల కథనం ప్రకారం.. హైదరాబాద్ వైపు నుంచి రామగుండం వైపు వెళ్తున్న కారు పెద్దకల్వల వద్దకు రాగానే డివైడర్‌ను ఢీకొట్టగా, రోడ్డు కింది వైపు దూసుకెళ్తూ పల్టీలు కొట్టింది. అందులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలు కాకుండా, ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. పెద్దకల్వల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డుపై డివైడర్లు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రశంసా పత్రం అందజేత

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 5: మండల కేంద్రానికి చెందిన గోళి చిన్నచంద్రయ్య ఇటీవల మృతిచెందగా, ఆయన కండ్లను సదాశయ ఫౌండేషన్‌కు దానం చేశారు. ఈ సందర్భంగా శనివారం చంద్రయ్య కుటుంబసభ్యులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రం అందజేసి, అభినందించారు. ఇక్కడ తహసీల్దార్ వకీల్, డీటీ శంకర్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

నేరాల నియంత్రణకు సహకరించాలి

ధర్మారం, అక్టోబర్ 5: నేరాల నియంత్రణకు గ్రామస్తులు సహకరించాలని ఎస్ఐ శీలం లక్ష్మణ్ కోరారు. శుక్రవారం రాత్రి నర్సింహుపల్లిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

సహకార సంఘ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు, కొండూరి రవీందర్‌రావు

రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు

ఓదెల, అక్టోబర్ 5: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు పేర్కొన్నారు. పొత్కపల్లిలో నాబార్డు నిధులు, సహకార సంఘం సొంత నిధులు ₹80లక్షలతో నిర్మించిన సహకార సంఘం నూతన భవనం, ₹27 లక్షలతో నిర్మించిన గోదామును కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కనగర్తి, ఓదెల, కొలనూర్‌లో గోదాముల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని తహసీల్దార్ యాకన్నను కోరారు. లో రైతులకు మెరుగైన సేవలు అందుతున్నాయని కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. అనంతరం 33మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, నాయకులు మూల ప్రేమ్‌సాగర్‌రెడ్డి, దొనకొండ మల్లారెడ్డి, అంబాల కొమురయ్య, పచ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్, కోట నిరంజన్‌రెడ్డి, బైరి రవిగౌడ్, వంగ శ్రీనివాస్, గుండేటి అయిలయ్య, పిట్టల రవికుమార్, చీకట్ల మొండయ్య, సీఈవో గోలి అంజిరెడ్డి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 5: మండలంలోని పలు గ్రామాల్లో 52మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పంపిణీ చేశారు. ఏమైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఇక్కడ తహసీల్దార్ వకీల్, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్దన్, ఆర్ఐలు అజీమ్, రాజేందర్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, మాజీ సర్పంచ్ తులా మనోహర్‌రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాజనవేన సదయ్య ఉన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి

గోదావరిఖని, అక్టోబర్ 5: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు ఖాజా నజీమొద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి బడ్జెట్ సమావేశంలో మైనార్టీల సంక్షేమానికి ₹3,003కోట్లు కేటాయింపు మైనార్టీలు గర్వపడే విషయమన్నారు. మైనార్టీల అభివృద్ధికి అందుబాటులో ముందుంటానని ఎమ్మెల్యే హామీఇచ్చారు.

లాభాల వాటాపై జీఎంకి వినతి

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 5: సింగరేణి సంస్థలోని సులభ్ కాంప్లెక్స్‌ల్లో పని చేస్తున్న కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలని ఆర్జీ-2 ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణకు ఇఫ్టూ నేత బీ అశోక్ వినతి పత్రం అందజేశారు. శనివారం జీఎం కార్యాలయంలో కాంట్రాక్టు కార్మికులతో కలిసి 2023-24లో సంస్థ ఆర్జించిన లాభాల నుంచి కాంట్రాక్టు కార్మికులకు ఇస్తున్న మాదిరిగానే సులభ్ కాంప్లెక్స్‌లో పని చేస్తున్న కార్మికులకు చెల్లించాలని కోరారు. సంస్థలో 200లకు పైగా కార్మికులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బుచ్చమ్మ, లలిత, రమేశ్ ఉన్నారు.

మౌద ఎన్టీపీసీలో ఐఎన్టీయూసీ విజయం

జ్యోతినగర్, అక్టోబర్ 5: మహారాష్ట్రలోని మౌద ఎన్టీపీసీ ప్రాజెక్టులో శనివారం జరిగిన ఉద్యోగుల గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీ అనుబంధ యూనియన్ విజయం సాధించింది. ఐఎన్టీయూసీకి 103 ఓట్లు రాగా, బీఎంఎస్‌కు 46ఓట్లు లభించడంతో ఐఎన్టీయూసీ గుర్తింపు సంఘంగా విజయకేతనం ఎగురవేసింది. గెలుపొందిన యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇక్కడి ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ సెక్రటరీ జనరల్ బాబర్ సలీం పాష ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ప్రణయ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమేశ్ ఎంపికయ్యారు.

ఆదాయ సృష్టిపై దృష్టి సారించాలి

పెద్దపల్లి అక్టోబర్ 5: ఆదాయం సృష్టించే మార్గాలపై జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శనివారం పెద్దపెల్లి ఎంపీడీవో ఆవరణలోని జిల్లా మహిళా సమాఖ్య నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పెట్రోల్ బంక్, కల్యాణ మండపం నిర్వహణ, వివిధ ఆదాయం సృష్టించే కార్యక్రమాలపై మహిళా సంఘాలు, అధికారులు దృష్టిసారించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా అందించే రుణాలను మహిళలు వినియోగించుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలన్నారు. మహిళా సమాఖ్య కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్, టాయిలెట్స్ మరమ్మతులు, నూతన టాయిలెట్ నిర్మాణ ప్రతిపాదనలు అందించాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీవో రవీందర్ రాథోడ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, కార్యదర్శి కోమల, తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

గ్రామ పాలనలో నిర్దేశిత లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) జే అరుణశ్రీతో కలిసి గ్రామ పంచాయతీల పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 10లోగా పరిష్కరించాలన్నారు. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోకి లేఅవుట్లు వస్తున్నాయో లేదో నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులోగా లక్ష్యం మేరకు పన్ను వసూలు చేయాలని, సెగ్రిగేషన్ షెడ్లు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సమావేశంలో డీపీవో వీరబుచ్చయ్య, ఎంపీడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఎంఈవోకు సన్మానం

ఎలిగేడు, అక్టోబర్ 5: సుల్తాన్‌పూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నరేంద్రాచారి శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ఎంఈవోగా బాధ్యతలు చేపట్టారు. డీటీఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈవోను సన్మానించారు. ఇక్కడ ఎంఈవోలు సురేందర్, రాజయ్య, మహేశ్, హెచ్‌ఎం దేవేందర్‌రావు, డీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి అప్పడి సంతోశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, నాయకులు రామ్మోహన్, వెంకటేశ్వర్లు, పీఆర్పీలు లక్ష్మీనారాయణ, శ్వేత ఉన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 5: జాతీయ రహదారులపై సరుకులు, ఇసుక, మట్టి, బూడిదతోపాటు ఇతర సామగ్రి తరలింపులో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్ హెచ్చరించారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట, అందుగులపల్లి గ్రామాల మధ్య శనివారం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా విధించారు.

రిటైర్డ్ కార్మికుల పెన్షన్ చెల్లించాలి

గోదావరిఖని, అక్టోబర్ 5: సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి డిమాండ్ చేశారు. ఎస్‌బీఐ బ్యాంకు నిర్లక్ష్యంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులైన కార్మికులకు పెన్షన్ చెల్లింపులు జరుగలేదన్నారు. శనివారం భాస్కర్‌రావు భవన్‌లో పెన్షన్‌దారులు ఏఐటీయూసీ నాయకులను కలిసి పెన్షన్ సమస్యను విన్నవించగా, వారు అధికారులతో మాట్లాడారు.

మహేశ్‌కుమార్‌కు సన్మానం

ధర్మారం, అక్టోబర్ 5: పోటీ పరీక్షల్లో ఐదు ఉద్యోగాలు సాధించిన శివ మహేశ్‌కుమార్‌ను శనివారం మండల కేంద్రంలో అలయన్స్ క్లబ్ ఆర్‌సీ తాళ్లపల్లి సురేందర్, క్లబ్ అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్ సన్మానించారు. శివ కుమార్‌తోపాటు అతడి తల్లిదండ్రులు సుశీల-లక్ష్మణ్, భార్య సునీతను వారు సత్కరించి, అభినందనలు తెలిపారు.

ఎన్ఎల్ఎం సభ్యుల సందర్శన

రామగిరి అక్టోబర్ 5: బుధవారంపేట గ్రామాన్ని శనివారం నేషనల్ లెవల్ మానిటరింగ్ (ఎన్ఎల్ఎం) సభ్యులు బాలమురళి, సనీల్ సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి, ఈజీఎస్ పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఇక్కడ ఏపీడీ సత్యనారాయణ, ఎంపీడీవో శైలజారాణి, విజిలెన్స్ ఆఫీసర్ కొమురయ్య, తదితరులు ఉన్నారు.

మానవ సంహారాన్ని ఖండించండి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 5: చత్తీస్‌గఢ్ అడవుల్లో మానవ సంహారాన్ని ప్రజా సంఘాలు ఖండించాలని టీఆర్‌సీపీఎస్, ఏఐఎఫ్‌టీయూ సంఘాల నాయకులు సదానందం, టీ రత్నకుమార్, జీ రాములు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఎన్‌కౌంటర్‌న సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అడవుల్లో అమయాక పౌరులను కాపాడడం కోసం వెంటనే సాయుధ పోలీసు బలగాలను ఉపసంహరించుకోవాలని, ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలన్నారు.

ఉచిత బస్సు పథకంతో నిండాముంచారు

పాలకుర్తి, అక్టోబర్ 5: కాంగ్రెస్ ప్రభుత్వం అవగాహన లేకుండా ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకంతో గిరాకీ లేక ఇప్పటివరకు 60మంది ఆటో డ్రైవర్లు చనిపోయారని ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ ఆవేదన చెందారు. శనివారం బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద పాలకుర్తి, అంతర్గాం, రామగుండం మండలాల ఆటో యూనియన్ జేఏసీ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ₹వెయ్యి కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మరణించిన 60 మంది కుటుంబాలకు ₹25లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి మండలాధ్యక్షుడిగా బరిగెల కమలాకర్, ఉపాధ్యక్షుడిగా ఎండీ జహంగీర్, కార్యదర్శిగా నెరవెట్ల లింగయ్య, కోశాధికారిగా మహేశ్వరం బాస్కర్, అధికార ప్రతినిధిగా పుప్పాల సత్యం కార్యవర్గ సభ్యులుగా తొమ్మిది మందిని ఎన్నుకున్నారు. రామగుండం కార్పొరేషన్ ఏరియా అధ్యక్షుడిగా అంబాల శంకర్, ఉపాధ్యక్షుడిగా కడప తరుణ్, ప్రధాన కార్యదర్శిగా శనిగరం రమేశ్, కార్యదర్శిగా జాకీర్ బాబర్, కోశాధికారిగా ఓడ్నాల శంకర్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఇక్కడ ఆటో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాతంగి శివరాజ్, రాష్ట్ర నాయకులు నీలారపు రవి, జిల్లా ఇన్‌చార్జి కాసిపేట రాజయ్య, జిల్లా కన్వీనర్ రేణిగుంట సురేశ్, షేక్ అబ్బుల్ జబ్బార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్5: మండల కేంద్రానికి చెందిన భూషణవేన లక్ష్మణ్ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబానికి బాల్యమిత్రులు (ఎస్సెస్సీ బ్యాచ్) అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు లక్ష్మణ్ కుటుంబానికి శనివారం ₹25వేలు అందించారు.

జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

జూలపల్లి, అక్టోబర్ 5: జూలపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. గోల్డెన్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యాపకులు విద్యార్థుల కు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు ఆటాపాటలతో సంతోషంగా గడిపారు. ఇక్కడ ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, అధ్యాపకులు పవన్‌కు మార్, వెంకటేశ్, సురేశ్, మహేందర్, వెంకటరమణాచారి, రమేశ్ ఉన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 5: పట్టణంలోని తిలక్‌నగర్‌లో శనివారం ప్రభుత్వ జనరల్ దవాఖాన ఐసీటీసీ కౌన్సిలర్ కట్కూరి శంకర్ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. హెచ్ఐవీ ఎయిడ్స్‌పై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇక్కడ ఎంఎల్‌హెచ్‌పీ హిమబిందు, వైఆర్‌జీ కోఆర్డినేటర్ మధుసూదన్, టెక్నిషియన్ శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

ఎలిగేడు, అక్టోబర్ 5: దేవీశరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా పలు మండపాల్లో కొలువుదీరిన దుర్గామాత శనివారం అన్నపూర్ణాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు.